COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

**విజయవాడ,**

**తేది : 21 డిసెంబర్, 2021**

## విశాఖ ఉక్కుపై కేంద్ర మంత్రి ప్రకటనకు ఖండన

విశాఖ ఉక్కు అమ్మకంపై వెనక్కి తగ్గేది లేదని అయితే ప్రయివేటీకరణ లేదంటే మూత అని నిన్న లోక్ సభలో కేంద్రం ఆర్థిక శాఖ సహాయమంత్రి ప్రకటన చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది. గత 300 రోజులపైనుండి విశాఖ ఉక్కు 100% అమ్మకానికి వ్యతిరేకంగా ఆంధ్ర రాష్ట్రంలో కార్మికులు, ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నా కేంద్ర బిజెపి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళడం దుర్మార్గం. ఇప్పటికే ఫైనాన్షియల్, లీగల్ అడ్వయిజర్‌లను నియమించింది.

రెండోవైపు విశాఖ ఉక్కులోని ముఖ్యమైన భాగాలను ప్రయివేటీకరించే చర్యలకు కూడా పాల్పడుతున్నది. విశాఖ ఉక్కు ప్లాంట్ మెయింటినెన్స్‌కు అవసరమైన రుణాన్ని సేకరించుకోకుండా రుణ పరిమితిని కుదించడం దారుణం. విశాఖ ఉక్కు విస్తరణకు తీసుకున్న రుణాన్ని ఈక్విటీగా మార్చుమని డిమాండ్ చేస్తున్నా దానిని పెడచెవిన పెట్టి ఎట్లాగైనా విశాఖ ఉక్కును కారుచౌకగా తన అనుయాయులకు కట్టబెట్టాలని కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ప్రయివేటీకరణతో అదనపు మూలధనం, విస్తరణ సామర్థ్యం, అత్యున్నత సాంకేతిక యాజమాన్య పద్దతులు వస్తాయని, దీనిద్వారా ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు పెరుగుతాయని మంత్రి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ఇది సాధ్యమైందనే వాస్తవాన్ని కేంద్ర బిజెపి దాచిపెట్టి కుట్రతో ప్రభుత్వ రంగ సంస్థలపై దుష్ప్రచారం చేస్తున్నది. విశాఖ స్టీల్‌ప్లాంటుకున్న ప్రధాన సమస్య సొంత గనులు లేకపోవడం. దేశంలోని అన్ని స్టీల్ ప్రయివేటు కంపెనీలకు సొంత గనులు కేటాయించారు. అంతేగాక ఎస్‌ఆర్, భూషన్ ప్రయివేటు స్టీల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు బ్యాంకు అప్పులను కూడా రద్దు చేశారు. కానీ విశాఖ స్టీల్‌ప్లాంటు విస్తరణకు తీసుకున్న రుణాన్ని మాత్రం కనీసం ఈక్విటీగా మార్చడానికి బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదు.

రాష్ట్ర ఎంపీలు లోక్‌సభలో కేవలం ప్రశ్నలకే పరిమితం కాకుండా విశాఖ స్టీలు అమ్మకంపై పార్లమెంటును స్తంభింపజేసే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని కోరుచున్నాం. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి